విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 31 మార్చి 2024 8 పేజీలు

ఎన్నికల ప్రవర్తనా

నియమావళి అమలుకు పటిష్ఠ చర్యలు

☞ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ఠ చర్యలు చేపట్టామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. జిల్లాలోని ఓటర్లు, వారి కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ విధుల కోసం సిబ్బంది కేటాయింపు-శిక్షణ, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలిస్తున్నట్లుగా గుర్తించిన డబ్బు-వస్తువుల స్వాధీనం, తదితర విషయాలలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను శనివారం కలెక్టరేట్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరించారు. జిల్లాలో ఈ నెల 28వ తేదీ నాటికి మొత్తం 18,14,371 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు ఈ నెల 16వ తేదీ నాటికి 5,457 పెండింగ్ ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 3,30,516 ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు ఆపరేట్ కాగా, వాటిలో 2,82,923 కార్డులను రిజిస్టర్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపించామన్నారు. ప్రింటర్ల నుంచి మరో 3,546 కార్డులు రావాల్సి ఉందని, 42,896 కార్డులు పోస్టల్ డిపార్ట్మెంట్ వద్ద పంపిణీ ప్రక్రియలో ఉన్నట్లు చెప్పారు. కాగా పోస్టాఫీస్ నుంచి డెలివరీ కాకుండా 1,151 కార్డులు వెనక్కి వచ్చాయని, వీటిని బి.ఎల్.ఓ.ల ద్వారా ఓటర్లకు పంపిణీ చేశామన్నారు. ఎపిక్ కార్డులు లేని ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చెప్పారు. ఒంగోలులోని రైజ్ కాలేజీలో రిసెప్షన్ సెంటర్ కౌంటింగ్ సెంటర్ను ఏర్పాటు చేశామన్నారు. కాగా, ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేకంగా మధ్యంతర (ఇంటర్మీడియట్) స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గానికి మార్కాపురంలో గుర్తించామన్నారు. దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలకు స్థానికంగానే మధ్యంతర స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే నెల 12వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం.ల మొదటి విడత

మిగతా 2 లో ...

నేడు చంద్రబాబు బాపట్ల రాక

▲ ఏర్పాట్లు పరిశీలించిన వేగేశన, తన్నెటి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదివారం బాపట్ల రానున్నారు. ప్రజాగళం సభలో పాల్గొని పార్టీ శ్రేణులకు అభ్యర్థులకు దిశానిర్దేశం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ మీద దిగుతారు. అక్కడ నుంచి 216 జాతీయ రహదారిపై కుక్కలవారిపాలెం, దరివాదకొత్తపాలెం, హయ్యర్‌నగర్, దగ్గుమల్లివారిపాలెం మీదుగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంటారు. ఫ్లైఓవర్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్‌లో ప్రజాగళం ఎన్నికల బహిరంగ సభలో

మిగతా 2 లో ...

నేడు చంద్రబాబు బాపట్ల రాక

మొదటి పేజీ తరువాయి

బాబు ప్రసంగించనున్నారు. బాపట్ల ఎంపీ అభ్యర్థి తన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మకు మద్దతుగా ప్రచారం చేస్తారు. అనంతరం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బాబు రాత్రికి బసచేయనున్నారు. సోమవారం ఉదయం హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్ వెళ్లనున్నారు. చంద్రబాబు పర్యటన, బహిరంగ సభను విజయవంతం చేయడానికి టీడీపీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం బాబు ప్రచార రథం వెళ్లే రహదారిని బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధిక సంఖ్యలో ప్రజలు ప్రజాగళం సభకు వచ్చేందుకు క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. వారితో పాటు తెదేపా నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ,గోలపల శ్రీనివాసరావు,రావిపూడి నాగమల్లేశ్వర రావు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : రెండేళ్ల తర్వాత వచ్చే రాజ్యసభ ఎన్నికల్లో ముస్లింను రాజ్యసభకు పంపుతానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శనివారం దుగ్గిరాలలోని ముర్తుజానగర్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌ను రాజ్యసభకు పంపుతాననడం ముస్లింల సంక్షేమంపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మైనార్టీల అభ్యున్నతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యపడిందన్నారు. సీనియర్ నాయకుడిని అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పాలనలో ముస్లింలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుతనంను అనుభవించారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో ఏడు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించడం చారిత్రాత్మకమని అన్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఒక ఉప ముఖ్యమంత్రిని నియమించడంతో పాటు అనేక నామినేటెడ్ పదవుల్లోను రాజకీయ ప్రాధాన్యత కల్పించారని తెలిపారు.

మహిళలు మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలి

విశాలాంధ్ర-గుంటూరు : కిరణ్ మజుందార్ షా, ఇంద్ర నూయి వలె మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెదపలకలూరులోని విజ్ఞాన్ నిరుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఫర్ ఉమెన్ కాలేజీలో శనివారం జరిగిన పరిచయ కార్యక్రమానికి డాక్టర్ పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు భవిష్యత్తులో ఏ బాధ్యతలు చేపట్టిన ప్రతి అంశంలోను నెంబర్ వన్‌గా ఎదగాలని సూచించారు. తాను ఈరోజు ఇంత హుందాగా ఉండడానికి తన తల్లి, భార్య ప్రధాన కారణమని తెలిపారు. అతి తక్కువ మంది మహిళలు మాత్రమే దేశంలో ప్రెసిడెంట్ స్థాయికి వెళ్లగలుగుతున్నారని, ఒకవేళ వెళ్లిన ఎక్కువ చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా అన్నారు. ఓటు హక్కు తొలిసారి ఉపయోగించుకునే ముందు మహిళలు ఒక్కసారి ఆలోచించి అభివృద్ధికి ఉపయోగపడే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కును ఎన్టీఆర్ అందిస్తే చంద్రబాబు నాయుడు మహిళా సాధికారికతను అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు, ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కూర్మనాథం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్య స్తంగా ఉందని, పట్టణం విస్తరిస్తున్న స్థాయిలో కార్మికులు లేకపోవడం వలన దోమల బెడద ఎక్కువగా ఉందని, వాటి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ కౌన్సిలర్లు కోరారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ హాలులో ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఆధ్వర్యంలో జరిగింది.. సమావేశంలో మొదటి అంశం చదవడం పూర్తికాగానే జీవో నెం.279 అమలులో ఉందా లేదా అనేది తెలియజే యాలని కౌన్సిలర్ రామయ్య కోరారు. అమలులో లేదని కమీషనర్ బండి శేషన్న తెలిపారు. కార్మికులు తగిన సంఖ్యలో లేకపో వడం వల్ల వార్డుల్లో నిర్వాహణ పనులు నిలిచిపోతున్నాయని రామయ్య అన్నారు. వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అజెండా లోని అంశాలు చదవడం పూర్తికాగానే అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగించారు. అసిస్టెంట్ కమీషనర్ అనూష, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా

నియమావళి అమలుకు పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి

ర్యాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. మే 2వ తేదీన ఎన్నికల పరిశీలకులు మరియు పోటీ చేస్తున్న అభ్యర్థుల సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు మాన్‌పవర్ మేనేజ్ మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, కంప్యూటరైజేషన్- సైబర్ సెక్యూరిటీ, స్వీప్, శాంతిభద్రతలు, ఈ.వి.ఎం. మేనేజ్మెంట్, ఈ.వి.ఎం. స్టోరేజీ కౌంటింగ్ లోకేషన్స్, మోడల్ కోడ్ అమలు, ఎన్నికల వ్యయ పరిశీలన, పోస్టల్ బ్యాలెట్స్, ఎం.పి.ఎం.సి., కమ్యూనికేషన్ ప్రణాళిక, ఓటర్ల జాబితా సవరణ, హెల్ప్లైన్ ఫిర్యాదులు, ఎలక్షన్ అబ్జర్వర్స్కు సహాయం పై జిల్లా స్థాయిలోనూ, నియోజకవర్గ స్థాయిలోనూ ప్రత్యేక నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. అదేవిధంగా పి-విజిల్, కాల్ సెంటర్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి, ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షించడానికి ఎలక్ట్రానిక్ మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ వచ్చే కథనాలను పరిశీలించడానికి, స్వీప్, సువిధ యాప్ ద్వారా వచ్చే అప్లికేషన్లను పరిష్కరించడానికి, ఎన్నికల వ్యయ నిర్వహణ మరియు ఎన్నికల వెబ్ కాస్టింగ్ పరిశీలించడానికి కూడా జిల్లా స్థాయిలో పలువురు అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించామని చెప్పారు. వాలంటీర్లు, ఉద్యోగులు, పోలింగ్ స్టేషన్లు, డోర్ నెంబర్లలో తప్పులు, ఓటర్లకు బహుమతుల పంపిణీకి సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) కార్యాలయం నుంచి 29 ఫిర్యాదులు రాగా, వాటిలో 25 పరిష్కరించి నివేదిక సమర్పించామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఫిర్యాదులను వెరిఫై చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన, రాజకీయ పార్టీల సమావేశాల నిర్వహణ, నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులు, వాలంటీర్లు వ్యవహరిస్తున్నారంటూ పత్రికలలో వచ్చిన 84 వార్తలపై విచారణ జరిపి చర్యలు తీసుకున్నామన్నారు. ఒక రెగ్యులర్ ఉద్యోగి, ఏడుగురు కాంట్రాక్టు ఉద్యోగులు, 20 మంది వాలంటీర్లు, ఇద్దరు రేషన్ షాపు డీలర్లపైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశం మేరకు అర్హులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ / సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రకటనలకు ముందుగానే అనుమతి ఇవ్వడానికి జిల్లా స్థాయిలో ఎం.సి.ఎం.సి. కమిటీ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సువిధ యాప్ ద్వారా కూడా సభలు, ర్యాలీలు, వాహనాలపై లోటీ స్పీకర్లతో ప్రచారం, తదితర అనుమతుల కోసం 334 అర్జీలు వచ్చాయని, వీటిలో 211 అర్జీలను ఆమోదించామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చును పరిశీలించడానికి, ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, ఇతర వస్తువుల రవాణాను అడ్డుకునేందుకు 24 ఎఫ్.ఎస్.టి., 40 వి.ఎస్.టి., 25 ఎస్.ఎస్.టి 9 వి.వి.టి., 9 అకౌంటింగ్ టీములు, 9 ఏ.ఈ.ఓ. లు టీములు, 50 ఎం.పి.పి. టీములు, 263 సెక్టార్ ఆఫీసర్లను నియమించామన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, టి.డి.పి., జనసేన, కాంగ్రెస్, బి.ఎస్.పి., బి.జె.పి. కలిపి జిల్లాలో ఇప్పటి వరకు రూ.18,54,500 లను ఎన్నికల ప్రచార నిమిత్తం ఖర్చు చేశాయన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలిస్తున్న రూ.75,46,985 ల విలువైన నగదు, వస్తువులను స్వాధీన చేసుకున్నామన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పార్టీలు, అభ్యర్థులకు వ్యతిరేకంగా వచ్చిన వార్తలు / ఫిర్యాదులపై ఆయా పార్టీలకు, అభ్యర్థులకు నోటీసులు పంపించి వివరణ తీసుకున్నామన్నారు. జిల్లాలోని మొత్తం 2,183 పోలింగ్ స్టేషన్లకు గాను, 486 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. అయినప్పటికీ స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన పోలింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్ కూడా నిర్వహించామన్నారు. పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు ఏప్రిల్ 5 మరియు 7వ తేదీలలో మొదటి విడత శిక్షణ ఇస్తామన్నారు. ఓటు విలువను తెలియజేస్తూ జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో స్వీప్ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఈసారి ఓటింగ్ శాతం పెరిగేలా వారిలో ప్రత్యేక అవగాహను కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఆర్.శ్రీలత, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా. అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు సభ విజయవంతం చేయండి

- మద్దులూరి మాల కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఆదివారం సాయంత్రం 4 గంటలకు బాపట్లలో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగనున్న బహిరంగ సభకు తరలి రావాలని చీరాల నియోజకవర్గ తెదేపా, భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య పిలుపునిచ్చారు. స్థానిక తెదేపా కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సభలలో చిన్నాన్న వైఎస్ వివేకానంద రెడ్డి హంతకులను పక్కనే పెట్టుకుని బెదిరింపుగా మాట్లాడుతున్నారన్నారు.ఆయన ధోరణితో విసుగు చెందిన ఆయన చెల్లెళ్ళు జగనన్నకు ఓటు వేయవద్దు అంటున్నారని గుర్తుచేశారు.వైకాపా ప్రభుత్వం బరితెగించి సభలను అడ్డు కోవాలని చూస్తున్నారని శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.తనకు అభ్యర్థిగా అవకాశం ఇస్తే తనపై కొన్ని శక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని,కానీ సహనంతో అందరినీ కలుపుకుని ముందుకు వెడతానన్నారు. సమన్వయంతో పని చేసి రానున్న ఎన్నికలలో విజయం సాధిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం మండలం లోని వాడరేవు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తోటవారిపాలెం భావనారుషిపేట చంద్రమౌళి నగర్ నివాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.తెదేపా సూపర్ సిక్స్ పథకాల గురించి,బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

- తెదేపాలో నిఖిల్ సిద్ధార్థ్ : ప్రముఖ టాలీవుడ్ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ నారా లోకేష్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు.ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ తమ కుటుంబానికి రాజకీయాలలో పోటీచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన మామయ్య ఎం.ఎం కొండయ్య విజయానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.గౌరీ అమర్‌నాథ్, మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు పండిట్ సువర్ణబాబు ఘన సత్కారం

విశాలాంధ్ర - దొనకొండ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేసిన పాలేటి సువర్ణబాబు పదవీ విరమణ సభ ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ-2 షేక్. అమీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 62 ఏళ్ళుగా బహుజన దృక్పదంతో డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా బోధనాభ్యాసం చేస్తూ మహనీయుల శిలా విగ్రహాలను పాఠశాలలో స్థాపించిన ఉత్తమ ఉపాధ్యాయులు సువర్ణబాబు అన్నారు. విశాల దృక్పదం, సమాజ సేవ ధ్యేయంగా తన ఉపాధ్యాయ జీవితాన్ని కొనసాగించారని ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు తెలిపారు. బహుజన ఉద్యోగుల సంఘం దర్శి నియోజకవర్గం ప్రతినిధి అట్లూరి రామారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉపాధ్యాయ వృత్తి విరమణ వరకు బుద్ధుని ఆశయాలను, డా. బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్తృత ప్రచారం చేస్తూ విద్యార్థులను బోధిసత్వ నిత్య సత్యాల వైపు నడిపించారని తెలిపారు. కార్యక్రమంలో సువర్ణబాబును సతీ సమేతంగా పాఠశాల సిబ్బంది, బహుజన ఉద్యోగుల నాయకులు, విద్యార్థులు ఘనం గా సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసనాయక్, కోటేశ్వర రావు, ప్రసన్నాంజనేయులు, వేణు, శ్రీనివాస రావు, నరసింహారావు, సుబ్బారావు, మాలతీ పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రమాదవశాత్తు సచివాలయ ఉద్యోగి మృతి చెందిన సంఘటన శనివారం పట్టణంలో జరిగింది. సమాచారం మేరకు పంచాయతీరాజ్ కార్యాలయం దగ్గర మూడో అంతస్తులో ఉంటున్న బెతం మల్లయ్య (35) బట్టలు తీగపై అరేసెందుకు మెట్లు ఎక్కుతుండగా కాలుజారి క్రింద పడిపోయినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్ర గాయాలైన ఈయనను వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలుస్తోంది. మల్లయ్య పట్టణంలోని 12వ వార్డు సచివాలయంలో ఉద్యోగం చేస్తున్నారు. ఇతని స్వగ్రామం నంద్యాల జిల్లా సుండిపెంట మండలం అని సమాచారం.

పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక దృష్టి

- ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు చంద్రబాబు రాక
- ఎట్టి పరిస్థితుల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైనం

విశాలాంధ్ర - మార్కాపురం : వైసీపీ పార్టీకి కంచుకోటగా ఉన్న పశ్చిమ ప్రకాశం పై తెలుగుదేశం పార్టీ ఈ సారి ప్రత్యేక దృష్టి సారించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు స్థానాన్ని, పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, గిద్దలూరు, వై పాలెం, దర్శి, కనిగిరి నియోజకవర్గాలలో ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆ పార్టీ దృడ సంకల్పంతో ఉంది. అందులో భాగంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మార్కాపురం వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో మార్కాపురం రావడం రెండోసారి. గత ఏప్రిల్ మాసంలో చంద్రబాబు నాయుడు తన పుట్టినరోజు వేడుకలను పశ్చిమ ప్రాంత పార్టీ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య మార్కాపురంలో ఘనంగా జరుపుకున్నారు. తిరిగి నేడు ఇక్కడకు రానున్నారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేస్తానని, ముఖ్యంగా మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని చంద్రబాబు గతంలో పదేపదే ప్రకటించే విషయం అందరికి తెలిసిందే. జిల్లాల విభజన సందర్భంగా మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిరాహార దీక్షలు జరిగాయి. అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఆ ఉద్యమాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు వైసీపీ ప్రభుత్వం పనితీరుపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. మా పార్టీ అధినేత టీడీపీ అధికారంలోకి రాగానే మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తారని పదేపదే చెప్పడం జరిగిందని, దీంతో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతును ఇస్తారని టీడీపీ నాయకులు ఆశాభావంతో ఉన్నారు. ముఖ్యంగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయకుండానే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జాతికి అంకితం చేయడం ప్రజలను మోసం చేయడమేనని టిడిపి పేర్కొంటుంది. నేటి చంద్రబాబు పర్యటన తమ పార్టీ కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తిని, భరోసాను నింపుతుందని టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పతనం తథ్యం

విశాలాంధ్ర - యర్రగొండ పాలెం : రాష్ట్రంలో పచ్చగాలి వీస్తుందని ఈగాలి తుఫానుగా మారడం ఖాయమని ఈ తుఫాను లో వైకాపా కొట్టుకు పోవాడం తథ్య మని మాజీ పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం యర్రగొండ పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, టీడీపీ ఏంపీ అభ్యర్థి మా గుంట శ్రీనీవాసారెడ్డి హాజరయ్యారు. కార్యక్ర మంలో భాగంగా కార్యకర్తలు మాగుం టను పరి చయం చేసుకునేందుకు అత్యు త్సహం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 40రోజుల వ్యవధిలో టీడీపీ రాష్ట్రంలో రాభోతుందని జోస్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వా నికి ఇక కాలం చెల్లి పోయిందని రాష్ట్రంలో ప్రజలకు మంచి రోజులు దాపురించాయన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజ కవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పుల్లల చెరువు నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి నియోజక వర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 150 కుటుంబాలు

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం, జేసీ అగ్రహారం, మల్లాపురం గ్రామాలకు చెందిన 150 కుటుం బాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాద రంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పాపిజెన్ని చంద్రశేఖర్, దప్పిలి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ మంత్రి నాగరాజు, దేరెడ్డి వెంకటే శ్వర్లు, మూర్క సుబ్బారెడ్డి, దొడ్డి పెద్ద సుబ్బారెడ్డి, గోపాల్ నాయక్, పాశం చిన్న వెంకటస్వామి, బి ఆవులయ్య, బాల గురువయ్య, తిప్పరాజు, నాగభూషణం, మల్లా పురం గంగిరెద్దుల కాలానికీ చెందిన తిరుమల పెద్ద నాగయ్య, బాలయ్య, తిరుమల అంకాలు, పెద్ద ఆంజనేయులు, గాదం పెద్ద బాలయ్య మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలక నిర్వహణ కోసం పోలీసు బలగాల కవాతు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. మండలంలోని నల్లగుంట్ల, వై చర్లపల్లి, ఎడవల్లి, గ్రామాలలో ఎన్నికల నేపథ్యంలో శనివారం ఎస్సై అంకమ రావు నేతృత్వంలో సెంట్రల్ ఆర్ముడు రిజర్వ్ పోలీసులు దోర్నాల మండలంలోని పలు గ్రామాలలో కవాతు చేపట్టారు. అలాగే ప్రజలను ఉద్దేశించి ప్రశాంత ఎన్నికల పై అవగాహన. 2024 మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చూడాలని స్థానిక ఎస్సై అంకమ్మరావు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు ఉమ్మడిగా జరుగుతుండడం వల్ల ప్రజలు ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా ప్రశాం త వాతావరణంలో తన ఓటు హక్కును వినియోగించుకొని ఎన్ని కలు సజావుగా జరగడానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు .ఎక్కడ ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ జరుగుతాయని దానిని ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కోరారు. దీనిపై ప్రజలకు పలు అవగాహన కల్పించారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఎఫ్.డి.పి.నెం.192/2021 ఇన్ ఓ.ఎస్.నెం.112/2018

ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్ - వాది

వర్సెస్

బోట్ల యల్లమంద & అదర్స్ - ప్రతివాదులు

To

ఆర్ 1 : బోట్ల యల్లమంద, తండ్రి అంజయ్య, ఆర్/ఓ. బొట్లపాలెం గ్రామం, పోతకమూరు పోస్ట్, దరిశి మండలం, ప్రకాశంజిల్లా.

మీకు పై కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు **తేది : 29-4-2024న ఉదయం గం॥10.30నిమిషములకు** పై కోర్టులో స్వయంగాగాని, లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల తెలువు కొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 29-4-2024

జి.టి. శివశర్మ, అడ్వకేట్

దరిశి, ప్రకాశంజిల్లా

PUBLIC NOTICE

This is to inform the General Public that my name is Bethapudi Bala Koteswara Rao, S/o. Pardha Saradhi and I am also called as Betapudi Bala Koteswara Rao in some of the records such as Aadhar Card and Pan card it was noted as Bethapudi Bala Koteswara Rao and in Pass Port it was mentioned as Betapudi Bala Koteswara Rao. So my initial is originally Bethapudi and in pronounsaction it was called as Batapudi some times however both are one and the same and belongs to me.

Bethapudi alias Betapudi Bala Koteswara Rao,
S/o. Late Pardha Saradhi, Pedapulivarru Village,
Bhattiprolu Mandal, Bapatla District.

మండల ఉపాధ్యక్ష పదవికి స్టాలిన్ రాజీనామా

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : జనసేన పార్టీకి ఓ కీలక నేత రాజీనామా చేశారు. తన రాజీనామాకు కారణం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం స్థాయి నేతలే కారణమని స్పష్టం చేశారు. వివరాల్లోకెళితే నాగులుప్పలపాడు జనసేన పార్టీ మండల కమిటీలో ఆ పార్టీ ఉపాధ్యక్ష పదవికి నిడమనూరు గ్రామానికి చెందిన ఊదరగుడి స్టాలిన్ బాబు రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తిగత కార ణాల వలన ఆ రాజకీయ పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించు కున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్.రియాజ్ కు సమాచారం అందించారు. శనివారం నాగులుప్పల పాడు మండల అధ్యక్షులు భూపతి మురళీ మోహన్‌కు తన రాజీనామా లేఖను అందజేసి, రాజీనామాకు గల కారణాలను తెలిపారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల నూజిల్లపల్లిలో శనివారం జగనన్న ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఒంగోలు రిమ్స్ ఎమ్మెస్ సర్జన్ ఇర్ఫాన్ హాజరయ్యారు .ఈ సందర్భంగా మధు శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో 310 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగేశ్వరరావు, కే అంజమ్మ, ఎస్ కే యం యం సుభాని, ఆనందబాబు, వెంకట ప్రసాద్, సి హెచ్ ఓ లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలపై అవగాహన

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్లగూడూరు మరియు మోపాడు గ్రామాలలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామ్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదా బాబు సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎం రామ్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు బంధాలకు బంధుత్వాలకు స్నేహానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు విద్వేషాలకు గురి కావద్దని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి. రానున్న ఎన్నికలలో ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటును వినియోగించుకోవాలి, చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలని, ఎన్నికల సమయంలో నియమావళి అతిక్రమించిన అటువంటి వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. సాయుధ బలగాలు పోలీస్ సిబ్బంది హోంగార్డులు ప్రజలు పాల్గొన్నారు.

వెంకట్రావును మెరుగైన వైద్యం అందించండి

- మంత్రి మేరుగు నాగార్జున

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట 40 డివిజన్ వైఎస్ఆర్ సీపీ కార్యకర్త బుట్టి వెంకట్రావు ఒంగోలు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సంతనూతల పాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆదివారం సందర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు సూచించారు. వారితో పాటు వైసీపీ మండల అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ కత్తి నేని శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు సూక తోటి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

- కనిగిరి సీఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-పీసీపల్లి : రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రలకు ఎటాంటి విఘాతం కలగకుండా ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం పీసీపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామమైన పెదఅలవలపాడు పెద ఇర్లపాడు గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అలాగే ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగానే అనుమతి పొందాలని తెలిపారు. అలా కాకుండా నిబంధనలను అతిక్రమించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి కేసు నమోదు అయినా ఆ కేసులు వారిని జీవితాంతం వెంటాడుతూ ఉంటాయని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడటమే తమ లక్ష్యమన్నారు సిఐ దాసరి వెంకటేశ్వరరావు వెంట పిసిపల్లి ఎస్ఐ టి రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేయండి

- బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైయస్సార్‌సీపీ అభివృద్ధి లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని దర్శి వైసీపీ సమన్వయకర్త, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక తాళ్లూరు బస్టాండ్‌లో గల వైసీపీ మండల నూతన కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు బూచేపల్లి కుటుంబం అండగా ఉంటుందన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి పనిచేసి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామాల వారీగా నాయకులు కార్యకర్తలతో గ్రామ సమస్యలపై చర్చించారు. ముందుగా జిల్లా పరిషత్తు చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ , బూచేపల్లి నందిని శివప్రసాద్ రెడ్డి నూతన కార్యాలయం ప్రారంభించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజారి దుర్భాకుల నగేష్ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో పూజలు చేశారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి కే వెంకటరత్నం, కాపా రమణారెడ్డి, కాపా నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ తాతపూడి మోజెస్ రత్నం రాజు, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి, మాజీ కన్వీనర్ సూది దేవరఅంజయ్య, జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, పాలుదుగు చిరంజీవి (మాజీ సైనికుడు) మేదరమెట్ల కోదండరామయ్య, ఆంజనేయ డైరీ ఎండి ఏనుముల శ్రీనివాసరెడ్డి, ఇరుగుల కొండా రెడ్డి, బేతపూడి పేరయ్య చౌదరి, తాళ్ల ఇంద్రసేనారెడ్డి, గూడాల లింగారెడ్డి పాల్గొన్నారు.

కమిషన్లకు కక్కుర్తిపడి మంచినీటి స్కీమ్ నిలుపుదల

- యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి

విశాలాంధ్ర-చీమకుర్తి : వైసీపీ నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి 30 వేల మందికి తాగునీరు అందించే చీమకుర్తి మంచినీటి వాటర్ స్కీమును నిలుపుదల చేశారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి విమర్శించారు. శనివారం చీమకుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు నాయకత్వంలో చీమకుర్తి వాటర్ స్కీమును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ బృందం రవి మాట్లాడుతూ చీమకుర్తి టౌన్‌లో పేద ప్రజలకు మంచినీటి సరఫరా నిమిత్తం 2018లో సెంట్రల్ ఆసియా అభివృద్ధి బ్యాంక్ 68 కోట్లు రిలీజ్ చేయగా 2018లో భూసేకరణ చేసి వర్క్ ఆర్డర్ నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం వర్క్ ఇవ్వగా నాగార్జున కంపెనీ వారిని వైసీపీ పెద్దలు కాంట్రాక్టర్‌ను బెదిరించి పది కోట్లు కమిషన్‌అడగగా ఇవ్వనందుకు పనులు నిలుపుదల చేయడం జరిగింది.

దీనికి వైసీపీ ప్రభుత్వ బాధ్యత వహించాలని కోరారు. చీమకుర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుత్తి రాజు, వెంకట్రావు జానీ,తదితరులు పాల్గొన్నారు.

'సింగంపల్లి'సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కనిగిరి : దివంగత సింగంపల్లి శ్రీహరి రావు సేవలు చిరస్మరణీయమని ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు అన్నారు. శనివారం కనిగిరి మండలం గానుగుపెంట మాజీ కరణం సింగంపల్లి శ్రీహరి రావు 21వ వర్ధంతి కనిగిరిలో జరిగింది బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ శ్రీహరి రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగంపల్లి కుటుంబ సభ్యులు సింగంపల్లి రాంప్రసాద్, ఎన్జీవో అసోసియేషన్ నాయకులు షేక్ హజరత్ అలి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే పి ఏ రమేష్, చీమలమర్రి రమేష్, కనిగిరి తాలూకా బ్రాహ్మణ సంఘం నాయకులు సాదు చలపతిరావు, వంశి, సుబ్బయ్య, హిందూ శర్మ, గణపవరపు రవి తదితరులు పాల్గొన్నారు.

18,19వార్డుల్లో పర్యటించిన నాగార్జున

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని 8వవార్డు, మరియు 19వ వార్డులలో గడప గడపకు మన మేరుగు నాగార్జున అన్న కార్యక్రమాన్ని ప్రారంభించిన సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున. ఈ కార్యక్రమంలో ప్రతి గడపకు తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిష్టపరి శేఖర్ రెడ్డి, జడే దశరథ రామ్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జయరామిరెడ్డిని కలిసిన దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి సోదరుడు మాజీ ఎంపీపీ ముక్కు జయరామిరెడ్డిని శనివారం హైదరాబాదులో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించాలని కోరారు. వెలిగండ్ల జడ్పీటీసీ ముక్కు జయరాంరెడ్డి, పీసీ పల్లి ఎంపీపీ అత్తుల జఫన్య, ఓకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకుపాటికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ను ప్రతిష్టాత్మకమైన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ వరించింది. ఈ సందర్భంగా తమిళనాడులోని హొసూర్ యూనివర్సిటీ సామాజిక సేవ విభాగంలో ఆకుపాటికి గౌరవ డాక్టరేట్ ను, ఒకమెమెంటో, ఒక డాలర్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. పామూరు మండలంలో ఆకుపాటి అన్నదాన కార్యక్రమాలు, పేదలకు ఆర్థిక సహాయాలు, దేవాలయాల నిర్మాణానికి సహకారం, వికలాంగులకు సహకారం, పాఠశాలకు, పలు ఆలయాలకు, చర్చిలకు, మసీదులకు వాటర్ ఫ్రిజ్లు బహుకరణ, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, , కరోనా సమయంలో 7,000 మందికి మాస్కులు శానిటైజర్లు , సోపులు, 500 మందికి పైగా బియ్యం, నిత్యావసరల పంపిణీ, కరోనా సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్థిక సహకారం అందించడం, హెల్త్ క్లినిక్ లకు ఫర్నిచర్లు అందించడం లాంటి ఎన్నో బృహత్తరమైన సహాయ కార్యక్రమాలను సమాజానికి అందించినదువల్ల ఈ గౌరవ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సమాజ సేవలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, భవిష్యత్తులో, ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు, సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు. డాక్టరేట్ ప్రధానం చేసిన సమాచారాన్ని తెలుసుకున్న పలువురు ఆకుపాటి బంధువులు మిత్రులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన బీసీ కాలనీ వాసులు 15 కుటుంబాలు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు బోయపాటి సాంబశివరావు, ఈదల అనిల్ కుమార్ల ఆధ్వర్యంలో ఏలూరి క్యాంపు కార్యాలయంలో వైసీపీకి చెందిన వారు టీడీపీలో చేరారు. వారిని ఎమ్మెల్యే సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని, ముఖ్యంగా యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉండటంతో రాష్ట్ర పునర్నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని దృక్పథంతో వైసీపీని వీడి టీడీపీలో చేరారు అందరూ కలిసి సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయాన్ని కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. ఒక్క ఛాన్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వల్ల ఈ 5 సంవత్సరాలలో అన్ని వర్గాల ప్రజలు, ఆర్థికంగా ఇబ్బందు లకు గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి వంకాయలపాటి వెంకటేశ్వర్లు, కృష్ణవేణి , బత్తుల రాము, ఈదల రవి, హరిబాబు, మండవ వెంకటేశ్వరరావు, నాదం నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

వైకాపా కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని రామకృష్ణా పురంలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ దంపతులు నిర్వహించారు. మండలంలోని ఈపురు పాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కరణం వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్య వైశ్య సామాజికవర్గం వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, ఆర్య వైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల పరిసర ప్రాంతాలలో విద్యాభ్యాసం చేస్తూ పాలిసెట్, ఎం సెట్, ఈసెట్ పోటీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ, పుస్తకాలు, వసతి సౌకర్యాలు, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు వేసో సంస్థ అధినేత మాజీ కౌన్సిలర్, బీసీ కమిషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య తెలిపారు. విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం చాలా సంతోషంగా ఉన్నదన్నా రు. విద్యార్థులకు ఉన్నత ఫ్యాకల్టీతో శిక్షణ నివ్వడమే కాకుండా వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 53 విద్యాసంస్థలను సందర్శించి పేద విద్యార్థుల వివరాలు సేకరించామన్నారు. అర్హులైన బాల బాలికలందరికీ విడివిడిగా శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

రెవెన్యూ అధికారులు న్యాయం చేయండి

విశాలాంధ్ర-టంగుటూరు : అనంతవరం పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 187 లో ఆక్వా రైతులు రొయ్యలు చెరువులు సాగు చేసుకుంటున్నారు. కొన్ని రోజుల నుండి హద్దుల గురించి అలకూరపాడు గ్రామానికి చెందిన వాకా వెంకటేశ్వర్ రెడ్డి, పమిడి చిన్న సుబ్బానాయుడు ఇద్దరికీ హద్దుల విషయమై వివాదాలు తలెత్తాయి. గతవారం వెంకటేశ్వర్ రెడ్డి తహసిల్దార్ కార్యాల యం ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పమిడి సుబ్బారాయుడు అక్రమంగా డ్రైనేజీ కాలవను నిర్మించారని ఆరోపణలు చేశారు. శనివారం పమిడి చిన్న సుబ్బానాయుడు విలేకరుల సమావేశంలో తనపై వాకా వెంకటేశ్వర్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేశారన్నారు. ఈ సందర్భంగా పమిడి చిన సుబ్బానాయుడు మాట్లాడుతూ సర్వే నంబర్ 187 లో వాకా అంకిరెడ్డి దగ్గర నుండి 1.50 సెంట్లు 1999వ సంవత్సరంలో కొనుగోలు చేశానన్నారు. అందులో 25 సంవత్సరాల నుండి రొయ్యలు సాగు చేస్తూ ఉన్నాను అన్నారు. సర్వే నంబర్ 187లో మొత్తం 6.54 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఉండగా, అందులో పమిడి చిన్న సుబ్బానాయుడుకు 1. 50 సెంట్లు, కంజుల కృష్ణారెడ్డికి 1.00 సెంట్లు, కాకుమాని జాలిరెడ్డికి 0.12 సెంట్లు, పత్తిపాటి మధుసూదన్ రావుకు 1.00 సెంట్లు, వాకా వెంకటేశ్వర్ రెడ్డి కి 2.92 సెంట్లు ప్రకారం భూమి కలిగి ఉన్నా రన్నారు. అయితే వాకా వెంకటేశ్వర్ రెడ్డి 3.25 సెంట్లు భూమిని ఆన్లైన్ చేయించుకున్నాడని ఆరోపించారు. రెవెన్యూ వివరాలు ప్రకారం వాకా వెంకటేశ్వర్ రెడ్డికి 2 ఎకరాల 92 సెంట్లు ఉండగా 3 ఎకరాల 25 సెంట్లు ఎలా ఆన్లైన్ చేసుకు న్నారని ప్రశ్నించారు. ఆలకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. గౌరవప్రదమైన ప్రధానోపాధ్యాయుడు పదవిలో ఉంటూ పక్కనే ఉన్న నా డ్రైనేజీ కాలువపై అక్రమానికి పాల్పడడం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుంది అన్నారు. నా వద్ద భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు డాక్యుమెంట్లు ఉన్నాయి. అతని వద్ద ఎలాంటి ఆధారాలు ఉన్న ఎడల తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాల క్రితం కాలవ నిర్మించి నేను వాడుకుంటున్నాను. నెల రోజుల క్రితం స్కూల్లో పనిచేసే వంట మనిషి, స్వీపర్, వాచ్ మెన్ సహాయంతో నా కాలువలో పరిచిన లక్ష రూపాయల విలువ చేసే బండలను ధ్వంసం చేశారు. దీనిపై టంగుటూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాము నేటికీ వారు చర్యలు తీసుకోలేదని అన్నారు. భూమి వివాదంపై ఫిబ్రవరి 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేశానని ఫిర్యాదు మేరకు అనంతవరం గ్రామ సచివాలయ సర్వేయర్ కొలతలు వేశారు, ఆ సమయంలో వాకా వెంకటే శ్వర్ రెడ్డి అడ్డుపడి సర్వేకు అడ్డు తగిలాడని అన్నారు. ఆ తరువాత మార్చి 23వ తేదీన మండల సర్వేయర్ కు మరొకసారి స్పందన ద్వారా సర్వేకు అప్లై చేశామని, మండల సర్వే కొలతలు నిర్వహించి హద్దురాలను ఏర్పాటు చేసినపుటికీ వాకా వెంకటేశ్వర్ రెడ్డి అభ్యంతరం తెలుపుతు న్నా డు అని అన్నారు. నా చెరువు కాలువ వద్ద ఏర్పా టు చేసిన డ్రైనేజీ కాలం హద్దుల విషయమై రెవె న్యూ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని నీరుగారుస్తూ నిర్వీర్యం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్ అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్లతో జిల్లాలో మాట్లాడుతూ 80 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు వ్యవసాయం పైనే జీవనం సాగిస్తున్న కూలీలు ఉన్నారని గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణ కొరకు సీపీఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉన్న పేదలు వలస వెళ్లకుండా ఉండేందుకు పార్లమెంట్లో గ్రా మీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తీసుకు రావడం జరిగిందని జెబి శ్రీధర్ తెలిపారు. నరేంద్ర మోడీ, జగన్ మోహన్ రెడ్డి చట్టాన్ని నీరుగార్చారని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పేదలు భుక్తి కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లే క్రమంలో బస్సు సౌకర్యా లు లేక ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలపై ప్రయాణాలు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నా రన్నారు. ఇళ్ల వద్ద ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు ఆదరణ కరువై విద్యాబుద్ధులకు దూరమవు తున్నారని అందుకోసం గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం సక్రమంగా నిర్వహించి వారికి పనిచేసే ప్రాంతంలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి 300 రోజులు పని కల్పించి రోజుకు రూ. 600 కూలీ ఇవ్వాలన్నారు. అదేవిధంగా పని ప్రాంతంలో ఎండ తీవ్రతకు సౌకర్యాలైన టెంట్లు, త్రాగునీరు, మజ్జిగ, ప్రథమ చికిత్స కిట్ కల్పించాలన్నారు. పని ప్రదేశానికి వెళ్లే సమయంలో ఐదు కిలోమీటర్లు దాటితే రూ. 15 అదనంగా ఇచ్చి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు నుండి పది శాతం కాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా గతం కంటే 50శాతం కూలీ పెంచి, గ్రామీణ ప్రాంతాల్లో వంద రోజులు పని ఏవిధంగా జరుపుతున్నారో అదేవిధంగా పట్టణ ప్రాంతంలోని పేదలకు కూడా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించి పట్టణ పేదలను ఆదుకోవాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఏఆర్ఓ, తాసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య తెలిపారు. మండలంలోని అన్నంబొట్లవారి పాలెం గ్రామంలో ఓటరు అవగాహన కార్యక్రమం జరి గింది. ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు చైతన్య వంతంగా ఓటు చేయాలని, ఎవ్వరూ ఓటు వేయకుండా ఉండరాదని, ఓటు వేయడం ఒక బాధ్యత అని తెలిపారు. ప్రలోభాలకు లొంగి ఓటు వేయకుండా, మంచి వ్యక్తిత్వం తో ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపా రు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కట్టా

రాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, వీఆర్వోలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అండగా ఉంటా: గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా తనకు అండగా ఉండి మరొకసారి గెలిపిస్తే అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని, ప్రజలకు అండగా ఉంటానని అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలోని అంకమతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గొట్టిపాటి గ్రామంలో విస్తృతంగా పర్యటించి మహిళలను వృద్ధులను యువతీ యువకులను పలకరిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పేలా మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ఎన్నికలకు ముందు గొప్పలు చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక దాని ఊసే ఎత్తడం లేదన్నారు. చంద్రబాబునాయుడు ముందుచూపు వల్లే గ్రామీణ ప్రాంతాల్లో సైతం సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఏపీలో ఏర్పాటుచేసిన ఐటీ కంపెనీలను వైసీపీ ప్రభుత్వం వెళ్లగొట్టిందని కొత్తగా కంపెనీలు ఏర్పాటు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడాన్ని యువత గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే టీడీపీలోకి

ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసమే తెలుగుదేశం పార్టీలో చేరానని ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లోని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో గుమ్మడి ఏసురత్నం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ చీరాల అసెంబ్లీలో ఉన్న ప్రజా సమస్యల గురించి నారా లోకేష్ కి వివరించడం జరిగిందని అధికారం చేపట్టాక అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. చీరాల అసెంబ్లీ అభ్యర్థి కొండయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని లోకేష్ సూ చించారని తెలిపారు. ప్రజావేదిక నాయకులు రామేశ్వరం కుమార్, ముసలయ్య, సజ్జ వెంకటేశ్వర్లు, ప్రశాంత్, మద్దులూరి గౌరి అమర్నాథ్ పాల్గొన్నారు.

మద్యం సీసాల పట్టివేత

విశాలాంధ్ర - టంగుటూరు : అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఓ మహిళను టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక టంగుటూరు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కారుమంచి గ్రామంలోని చల్లా కోటేశ్వరమ్మ అనే మహిళ అక్రమంగా బెల్ట్ షాపును నిర్వహిస్తూ ఉండగా అదుపులోకి తీసుకొని, ఆమె వద్ద నుండి 38 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆమెపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు. ఎస్సై ఎ. నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్రమ మద్య రవాణా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు పాల్పడేవారిని ఉపేక్షించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ స్థలంలో హెచ్చరిక బోర్డు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి పట్టణంలోని కొత్తూరులోని వెన్నెల అపార్ట్మెంట్ ఆంజనేయస్వామి దేవస్థానం మధ్య ఉన్న ఖాళీ స్థలం సర్వే నెంబర్ 531లో ఉన్న ఖాళీ స్థలం కనిగిరి మున్సిపాలిటీకి చెందినదని కమిషనర్ రంగారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ స్థలము ఎవ్వరూ స్వాధీనంలో లేదని తెలిపారు. ఈ స్థలమును ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ స్థలంలో సచివాలయ సిబ్బంది సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.

కదిరి బాబురావును కలసిన దద్దాల

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును శనివారం హైదరాబాదులో కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. మీ పూర్తి సహాయ సహకారాలు అందజేసి తన విజయానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ వెనుకబడి మన కనిగిరి ప్రాంత అభివృద్ధికి యువకులకు వైయస్ఆర్సీపీ టికెట్ ఇవ్వడం హర్షించే విషయం అన్నారు. దద్దాల నారాయణ గెలుపుతో పాటు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి రెడ్డి భాస్కర్‌రెడ్డి విజయానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, గడ్డం రంగారెడ్డి చోడా రవిచంద్ర రెడ్డి, బసవి చంద్రశేఖర్ తిరుపతిరెడ్డి, రామచంద్రారెడ్డి, సతీష్‌కుమార్ రెడ్డి గుంటగ తిరుపతిరెడ్డి, ఓకే రెడ్డి, జఫన్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి

విశాలాంధ్ర - పామూరు : వైసీపీ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందని టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలోని విరాట్ నగర్‌లో టీడీపీ, జనసేనబీజేపీ కూటమి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా వివరిస్తూ కరపత్రాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండిశెట్టి వెంకటరమణయ్య, మాజీ సర్పంచ్ డి.వి.మనోహర్, టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయోధ్య మీరు బాబు, టీడీపీ పక్కన యోజన నాయకులు పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, జనసేన నాయకులు గోస్ట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీలో మూడు కుటుంబాలు చేయాయి మండలంలోని వగ్గం పల్లి పంచాయతీ కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పారా వెంకటేశ్వర్లు తో పాటు మరో రెండుకుటుంబాలు కనిగిరి టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండవలు కప్పి సాదరంగా పార్టీలోకి ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించారు. నేటి నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునిగా ఇంటింటా తిరిగి నరసింహారెడ్డి గెలుపుకు సాయి శక్తి కృషి చేస్తానని పారా వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడ వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుపై ఓటేసి అశోక్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వారి సతీమణి పుష్పలీల 2వ రోజు నల్లబండబజారు, 17వ వార్డులోని చిన్న మసీద్ రోడ్, ఇరిగేషన్ కాలువ లైన్, సెయింట్ పాల్స్ వీధుల్లో ఇంటింటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో అశోక్‌రెడ్డిని సైకిల్ గుర్తు పై ఓటు వేసి డాలని కోరారు. మీకు ఏ సమస్య వచ్చిన గిద్దలూరు పట్టణంలోనే ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే వారి లక్ష్యమని, మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి అశోక్‌రెడ్డిని గెలిపించాలని మరియు ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు షేక్ పెద్ద మస్తాన్, షేక్ పెద్ద బాషా, చింతలపూరి బాలరాజు, పిడతల రవితేజ, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బీజేపీ నాయకురాలు పిడతల సరస్వతీ, పట్టణ కౌన్సిలర్ పాలుగుళ్ల శ్రీదేవి, మరియు పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి : ఎస్పీ వకుల్

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందనే భరోసాను కల్పించడానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న సమస్యాత్మక గ్రామాలలో జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది,కేంద్ర సాయుధ బలగాలతో సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఎన్నికలు జరిగేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు రాజ్యాంగం ద్వారా వారికి సంక్రమించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని బాపట్ల రూరల్, మార్టూరు, సంతమాగులూరు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాలలోని ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ అధికారులు, సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

స్థానిక బీసీలకే అసెంబ్లీ టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - చీరాల : స్థానిక బీసీలకే అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం చీరాల కొత్తపేటలో స్థానిక బీసీ నాయకులకే అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చీరాలలో అత్యధికంగా బీసీ, ఎస్సిలు ఉంటే ఎక్కడో వలస నాయకులను తీసుకొచ్చి చీరాలలో నిలబెడుతున్నారన్నారు.చీరాల నియోజకవర్గ సమస్యలు స్థానిక నాయకు లకు తెలుస్తుంది కానీ, వలస నాయ కులకు ఏమి తెలుస్తుందన్నారు.స్థానిక నాయకులకు అవకాశం కల్పిస్తే చీరాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎవరో వచ్చి ఇక్కడ చేసేదేమీ లేదన్నారు. నేడు చీరాలలో జరిగే బహిరంగ సభను బీసీలు,ఎస్సిలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బలహీన వర్గాల సమా ఖ్య రాష్ట్ర నాయకులు ఆశీర్వాదం, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు' చేనేత జన సమైక్య నాయ కులు మాచర్ల మోహనరావు'దళిత మహా సభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జులియన్ దామర్ల శ్రీకృష్ణ, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు మోహన్ కుమార్ ధర్మ,పేర్లి రత్నం పాల్గొన్నారు.

చేనేత బిడ్డను ఆశీర్వదించండి సజ్జా హేమలత

విశాలాంధ్ర - చీరాల : చేనేత బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆదరించాలని టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత అన్నారు. శనివారం చేనేత పురికాలనీలో ఇంటింటికి తిరిగి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్న ఆదరించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సజ్జా హేమలత మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో చేనేత బిడ్డగా పోటీ చేస్తున్నానని తనకు మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు.స్థానికులకే స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందని మనందరి సమస్యలు పరిష్కారం కావాలంటే తమ విలువైన ఓటును స్థానికురాలనైన తనకు వేయాలని కోరారు.ఈ టీడీపీ అధినేత చీరాల అసెంబ్లీ సిటు విషయంలో పునరాలోచన చెయ్యాలని స్థానికులకే అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : అధికార వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఒమ్మేవరం గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన 30 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు టీడీపీ అభ్యర్థి బియన్ విజయ్‌కుమార్, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ బిఎన్ విజయ కుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపాలనలో ప్రజలు విసుకు చెందారన్నారు మాటలలో తప్ప చేతల్లో అభివృద్ధి శూన్యమన్నారు. తెలుగు దేశం పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపే చూస్తున్నారన్నారు ప్రజలంతా టీడీపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలోనే కూటమి పార్టీ అధి కారం చేపట్టడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు తేళ్ల మనోజ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి సురేష్, గ్రామ సర్పంచ్ పాలపర్తి బాలకోటి పాల్గొన్నారు.

లైసెన్స్ తుపాకులు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించండి

– జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర – గుంటూరు : స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణు గోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీతో కలసి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ గన్స్ అప్పగించడంపై శనివారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే యజమానులు తమ లైసెన్స్‌డ్ తుపాకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించవలసి ఉంటుందన్నారు. తుపాకి లైసెన్స్ ఉన్న వారి జాబితా ఇప్పటికే పోలీస్ శాఖాధికారులు సిద్ధం చేయడం జరి గిందని, వారందరికి లైసెన్స్ గన్స్ ఉపయో గించడంపై సమాచారం పంపిం చడం జరిగిందన్నారు. సరెండర్ చేసిన తుపాకులు ఎన్నికలు ముగిసిన తరువాత సంబంధిత లెటర్ చూపించి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. లైసెన్స్ తీసుకున్న వారు వీలైనంత త్వరగా తుపాకులను సరండర్ చేయాలని అన్నారు. అడిషనల్ ఎస్పీ సుప్రియ నిసికేస్, డీఆర్వో పెద్ది రోజా, ఎల్‌డి ఎం.మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గణియా మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గంలోని 286 మంది బూత్ లెవెల్ అధికా రులు, 28 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సెక్టార్ అధికారులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించ వద్దని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు తాత్కాలిక పార్టీ కార్యాలయాలు తెరవకుండా చూడాలని, ఎవరైనా అనుమతులు లేకుండా తాత్కాలిక పార్టీ కార్యాల యాలు ప్రారంభించినట్లయితే, తక్షణమే రిటర్నింగ్ అధికారి వారికి తెలియజేయాలని ఆదేశిం చారు. ప్రతి బీఎల్వో దగ్గర రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, వారి సెక్టార్ అధికారులు దగ్గరలోని పోలీస్ స్టేషన్ వివరాల సమాచారం అందుబాటులో ఉంచుకో వాలని తెలిపారు. బీఎల్వోలు ఎటువంటి ఎన్నికల ప్రచా ంలో పాల్గొనకూడదని, ఏ రాజకీయ నాయకులు, ఏ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా గ్రూపులలో మెంబరుగా కూడా ఉండకూడదని తెలియజేశారు. ఓటర్ల జాబితాపై పూర్తి సమాచారం జనవరి 22వ తేదీన తుది జాబితా ప్రచురణ తర్వాత జరిగిన చేర్పులు, తొలగిం పులు మార్పులపై సమగ్రంగా అవగాహన ఉండాలని, 85 సంవత్సరాలు పైబడిన వారు, ఓటర్ల జాబితాలో మార్క్ చేసిన దివ్యాంగుల వివరాలు రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలియజేశారు. బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్ ద్వారా ఓటర్లకు నైతిక ఓటింగ్‌పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. తదుపరి పోలింగ్ కేంద్రా లలో ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష జరిపారు.

స్ట్రాంగ్ రూముల్లో తగిన ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈవిఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో తగిన ఏర్పాట్లు తక్షణం చేపట్టాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి పట్టణ, ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. శనివారం స్థానిక ఏసీ కాలేజీలోని మీటింగ్ హాలు, తరగతి గదులను ఈవీఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రా లు, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం అధికారు లతో కలిసి కమిషనర్ పరిశీ లించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వినియోగించే ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్, పంపిణీ కేంద్రాలను స్థానిక ఏసీ కాలేజీలో ఏర్పాటు చేయనున్నామని, అందుకు తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కళాశాల ప్రతి నిధులను ఎప్పటి వరకు కళాశాల జరుగుతుంది. ఎన్ని తరగతి గదులు మీటింగ్ హాల్స్ ఉన్నాయి. మౌలిక వసతులు, పార్కింగ్ తదితర అంశాలను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఏఆర్ ఓలు ప్రత్యక్ష పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఆర్‌ఓలు సునీల్, భీమరాజు, వెంకటలక్ష్మీ, సెక్టోరల్ అధికారి శ్రీధర్, ఈఈ సుందరరామిరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ ఎస్ఎన్ ప్రసాద్, సర్వేయర్ లోకేష్, జీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

ఓడిపోతామని భయంతోనే నారా లోకేష్ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ ంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారా లోకేష్ ఓడిపోతామని భయం తోనే వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచార రథంపై దాడి, డ్రైవర్‌ను కొట్టడాన్ని వైసీపీ మంగళగిరి నగర అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు ఖండించారు. శనివారం నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మునగాల మల్లేశ్వరరావు, ఆకురాతి రాజేష్, సంకె సునీతా మాట్లాడుతూ శుక్రవారం రాత్రి మంగళగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య నగర పరిధిలోని బ్రహ్మానం దపురంలో టీడీపీకి చెందిన కొందరు ప్రచార రథంపై దాడి చేసి, వాహన చోదకు డును కొట్టడం ఫ్లెక్సీలు చించడంపై వైసీపీ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ హేయమైన చర్య అని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల ఇల్లు కట్టిస్తామని, హైదరాబాదులోని గచ్చి బౌలి లాగా తీర్చిదిద్దామని నారా లోకేష్ చౌకబారు, అబద్ధ ప్రచారం చేస్తున్నారన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో 30 సంవత్సరాలుగా ఉన్న పంచాయతీ నుంచి మున్సిపాలిటీ గాని, రెవిన్యూ డివిజనల్‌గా చేయలేకపోయారన్నారు. బీసీ మహి ళ మురుగుడు లావణ్య రాజకీయ కుటుంబం నుంచి వచ్చా రని స్థానికులని, టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ ఎన్నికలు అయిపోగానే హైదరాబాద్ వెళ్తారని ఆయన మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

బాబు సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం

విశాలాంధ్ర-మంగళగిరి : అవినీతి పాలనతో రాష్ట్రం అధోగతి పాలైం దని, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదల భవిష్య త్‌కు భరోసా ఇస్తాయని గోవాడ దుర్గారావు పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం 6వ వార్డులోని ఏపీఎస్పీ గేటు పరిసర ప్రాంతాల్లో 1,60,164 బూత్ స్థాయిలో శనివారం సూపర్ సిక్స్‌పై ఇంటింటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు. టీడీపీ వస్తే ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరు తుందో ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. గోవాడ దుర్గా రావు మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొస్తారని తెలియజేశారు. రాష్ట్ర సాధికార సమితి కృష్ణ బలిజ సభ్యుడు అన్నం నాగబాబు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం 'రన్ ఫర్ జీసస్'

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళ గిరి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్వర్యంలో శనివారం ఉదయం ఈస్టర్ పండుగ నేపథ్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ నగరంలోని క్రైస్తవ సంఘాలు రన్ ఫర్ జీసస్ పేరిట భారీ ర్యాలీని నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహ సెంటర్ నుంచి రన్ ప్రారంభమై, గౌతమ బుద్ధా రోడ్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, విజయా డీలక్స్ మీదుగా పాత మంగళగిరి, హుస్సేన్ కట్ట, మిద్దె సెంటర్, చేరుకుంది. భారతదేశంలో సెక్యుల రిజం వర్ధిల్లాలని, మైనా రిటీల హక్కులను కాపాడాలని, చర్చీలపై, పాస్టర్లపై దాడులను అరికట్టాలంటూ నినాదాలు చేసారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి మిస్సింగ్ కేసు నమోదైంది. గుంటూరు జిల్లా, తాడేపల్లి పట్టణం నెహ్రూ బొమ్మ సెంటర్‌కు చెందిన బుర్రముక్కు సాంబిరెడ్డి(50) ఈ నెల 8వ తేదీ శివరాత్రి పండుగ రోజు ఉదయం ఇంట్లో నుంచి వెళ్లినట్లు అప్పటి నుంచి కనిపించడంలేదని సాంబిరెడ్డి భార్య ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఈనెంబర్లు తాడేపల్లి పోలీస్ స్టేషన్-08645 272186, కుటుంబ సభ్యులు 9951843275, 9985725064 సంప్రదించాలని కోరారు.

పశుసంపదను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర – నాగులుప్పలపాడు : పశుసంపదను పెంపొందించుకోవాలని జెడిఏ బేబీ రాణి సూచించారు. పశుపోషకులు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈదుమూడి గ్రామంలోని పశు వైద్యశాలలో శనివారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జె డి ఏ బేబీ రాణి మాట్లాడారు. పాడి రైతులు, గొర్రెల కాపరులు వేసవిలో యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. చల్లటి వాతావరణం లో పశువులు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులకు ఎక్కువ మోతాదులో త్రాగునీటిని అందించాలన్నారు. పశు వైద్యశాల ఆవరణలో పశువులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. 40% రాయితీతో మంజూరైన మేతకోసే యంత్రాన్ని లబ్ధిదారునికి జెడిఏ బేబీ రాణి అందజేశారు. 70 శాతం రాయితీతో మంజూ ౖన గేదెలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో పశు వైద్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న పెద్దిరెడ్డి

విశాలాంధ్ర – మార్కాపురం : వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి టీడీపీ జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయు డు సమక్షంలో నేడు జరుగు బహిరంగ సభలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అయన సోదరుడు కెపి క్రిష్ణ మోహన్‌రెడ్డిలపై పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి గతంలో అనేక భూ ఆరోపణలను చేయడం జరిగింది. ఈయనను వైసీపీ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెండ్ ఎత్తి వేసిన కొద్ది రోజులకే ఆ పార్టీకి గుడ్‌బైచెప్పి తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు.

చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : నియోజకవర్గ పరిధిలోని నడింపాలెం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో భాగంగా కారును తనిఖీ చేయగా ఎన్నికల నియమాలను ఉల్లంఘించి పల్నాడు జిల్లా వినుకొండకు చెం దిన షేక్ కాలేషా వలి అను అతను సరియైన పత్రాలు, బిల్లులు లేకు ండా పరిమితికి మించి తీసుకువెళుతున్న లక్ష రూపాయల నగదును గుర్తించి సదరు నగదును తదుపరి చర్యల నిమిత్తము ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ వారు, ఎఫ్ఎస్‌టీ టీమ్ వారు స్వాధీనపరుచుకున్నారు.

సబ్ కార్యాలయంలో పీడబ్ల్యూడీ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజక వర్గ స్థాయి పిడబ్ల్యూడి (వికలాం గుల) కమిటి సమావేశం జరిగింది. రాబోవు సాధారణ ఎన్నికల్లో భాగంగా వికలాంగులైన ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక సదుపాయాలు, హోం ఓటింగ్, వికలాంగుల ఓటర్లలో ఓటింగ్ శాతం పెంపొందించుటకు తీసుకోవ లసిన చర్యల గురించి వికలాంగుల సంఘం, ఇతర సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, విద్యాశాఖాధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా సౌభాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా అడ్వకేట్ మాజేటి సౌభాగ్యలక్ష్మి శనివారం జిల్లా కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లా డుతూ తన ఈ బాధ్యతలు రావడానికి సహకరిం చిన ప్రతిఒక్కరికి ధన్య వాదాలు తెలియజేశారు. న్యాయవాద వృత్తికి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన

విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం విస్తృతంగా పర్యటించారు.తొలుత ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పర్చూరు మండలం చెన్నుబొట్ల అగ్రహారం ఎస్సీ కాలనీవాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యువకులతో ముచ్చటించారు. ఉద్యోగ ఉపాధి చదువులు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగులపాలెం గ్రామంలో పర్యటించారు. కొల్లా రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొల్లా రత్తయ్య సతీమణి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గొట్టిపాటి రంగారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సీ కాలనీకి చెందిన తెలుగు యువత నాయకులు మేకల నాగరాజు మాతృమూర్తి దేవదాన

మ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే బండారు ఏసమ్మను పరామర్శించారు. అనంతరం స్వర్ణ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. సోమిశెట్టి శ్రీకాంత్ కుమార్తెను పరామర్శించారు. చింతపల్లి హనుమంతు రావును కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట నాగమల్లేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇస్తాల రాయప్ప చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. బండి కృష్ణను పరామర్శించారు. అలాగే ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిమ్మిడ్డపాడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా వాళ్ళ కుటుంబాలను పరామర్శించిన ఆయన వారికి ధైర్యం చెప్పారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజ లందరికీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని పథకాలను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా

మంత్రి సురేష్‌కు మద్దతు తెలిపిన భవన నిర్మాణ కార్మికులు

విశాలాంధ్ర - ఒంగోలు : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు భవన నిర్మాణ కార్మికులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొండపి నియోజకవర్గం నుంచి హైదరాబాదు బాలానగర్ పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణ పనుల కోసం వెళ్లిన కార్మికులతో మంత్రి సురేష్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రంగాలకు అవసరమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని, అందుకే ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు వైసిపి వైపే ఉన్నారని అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసిపికి అండగా నిలబడి కొండపి నుంచి తనను ఆదరించాలని కోరారు. తనను గెలిపించి ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత సరైన నిర్ణయం తీసుకొని మేలు జరగాలంటే వైసీపీ ప్రభుత్వం ద్వారానే తప్ప మరెవరికి సాధ్యం కాదని గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఘనంగా ఆయనకు స్వాగతం పలికి, సత్కరించారు. మంత్రి సురేష్ కు కార్మికులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేష్

విశాలాంధ్ర - ఒంగోలు : క్రైస్తవ సోదర సోదరీమణులకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. శిలువపై మరణించిన యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పర్వదినాన్ని జరుపుకుంటారని ఆయన అన్నారు. ఆనందంగా భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ పథకాలు ప్రతి ఇంటికి మేలు

విశాలాంధ్ర - పామూరు : తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు బొల్లానరసింహారావు, యారవ శ్రీనివాసులు అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని తూర్పు వీధి వైయస్సార్ రోడ్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంను పట్టణ ఎన్నికల కమిటీ అధ్యక్షులు డివి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ఐదు సంవత్సరముల పాలనలో అవినీతి అక్రమాలు విధ్వంసాలతో రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు కనిగిరి టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ జమీర్ బాబు, పండికి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, కోటిరెడ్డి, నర్సింగ సాంబయ్య, టీడీపీ, జనసేన బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర - మార్కాపురం : వైసీపీ నాయకులు, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు ఎస్‌కె నజీర్‌అహ్మద్ ఆధ్వ ర్యంలో రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం రాత్రి మదీనా మసీద్ వద్ద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేక్ మున్సిపల్ చైర్మన్ సిహెచ్ బాలమురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఎస్ కె. ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాష, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పఠాన్ అమీరుల్లా ఖాన్, పూల సుబ్బయ్య కాలనీ వైసీపీ నాయకులు ఎస్‌కె ఉస్మాన్, ఎస్ కె షెక్షావలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ కౌసర్ మసీదు ముత్తవల్లి షేక్ కాసిం మిత్రబృందం రాంబాబును ఘనంగా సన్మానించారు.

ఆరు పథకాలు ప్రజలకు స్వర్ణయుగం

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయితీలో గల ఉసుళ్ళ పల్లి ఎస్సీ కాలనీలో కనిగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం, శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ,క్యాలెండర్ పంపిణీ చేస్తూ కనిగిరి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డికి మరియు టీడీపీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనువాసులురెడ్డి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ప్రజలకు సానికొమ్ము తిరుపతిరెడ్డి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం నాయకులు కస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మువ్వా రంగసాయి యాదవ్, గాయం రామిరెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,కోటపాటి శేషయ్య, తాతపూడి బుజ్జి, సుమిత్ర తిరుపతిరెడ్డి,సూరిశెట్టి శివ,చలికినీడి రాజేష్,బేతం ఏ స్కేల్,నాగూరి కోటయ్య, జట్టబోయిన వెంకటేశ్వర్లు,బుర్రి చిన్న గురవయ్య,ఎనోష్, షేక్ కాసింవలి,ప్రభయ్య, వీ.లక్ష్మయ్య, డీలర్ వెంకటేశ్వర్లు,పులిమి హరి, యలనాటి చిన్న కోటయ్య,యలనాటి బలరాం, కొదమల తిమోతి,కొదమల చిన్న,కొదమల ఇర్మియ, కోదమల జేమ్స్,కొదమల చిన్న ఏసు, కుమ్మరి తిరపతయ్య, సురగాని నాగేష్,సలికినీడి రాజేష్,జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట రావు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి .. దర్శిని అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర – దర్శి : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా దర్శి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ శాసన సభ అభ్యర్థి డాక్టర్ లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 40సంవత్సరాల చరిత్ర గల రాజకీయ కుటుంబం నుండి వస్తున్న కడియాల లక్ష్మి గొట్టిపాటిని అందరించి గెలిపించాలని అన్నారు. ప్రజా సేవ చేసెందుకే రాజకీయాల్లోకి రావడం జరుగుతుందని పేర్కొన్నారు. దర్శి నియోజకవర్గ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే గెలుపు కళ్ళముందు కనిపిస్తుందని అన్నీ వర్గాలను కలుపుకొని అభివృద్ధి చేస్తామని అన్నారు. లక్ష్మి కుటుంబానికి దర్శి నియోజకవర్గంతో మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. స్వర్గీయ మంత్రి గొట్టిపాటి హనుమాంతారావు, లక్ష్మి తండ్రి స్వర్గీయ గొట్టి పాటి నరసయ్య, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవిలకు అందరితో మంచి పరిచయాలు ఉన్నాయని చెప్పారు.

మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచెయ్యాలని అన్నారు. పార్టీ నిర్ణయం మెరకు అభ్యర్థి కడియాల లక్ష్మి గొట్టిపాటిని గెలిపించు కోవడం మన అందరి బాధ్యతని అన్నారు. దర్శి నియోజకవర్గంలో గెలిపించి చంద్రబాబుకి గిఫ్ట్‌గా అందించాలని అందరం సమిష్టిగా పని చెయ్యాలని అన్నారు. వైసీపీ నుండి భారీ వలసలు ఉంటాయని ఆత్మీయ సమావేశంలో వైసీపీ నాయకులకు భయం పుట్టు కుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంతోనే పేదలకు అన్నీ పథకాలు అందుతాయని అన్నారు. కూటమి అభ్యర్థిని గెలిపించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే గెలుపు సునాయాసం అవుతుందన్నారు. సాగర్ మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల కుటుంబం కార్యకర్తల విలువ తెలిసిన కుటుంబం మాది మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన గద్ద దర్శి చంద్రబాబు మా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాము, అవినీతిపాలనకు చరమగీతం పాడుదామని, అందరి సహకారం మాకు అందించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో శివకోటేశ్వరరావు, కూరపాటి శ్రీను, వీసి రెడ్డి, నెమలీలాయ్య, మండపకుల శ్రీను, మరెళ్ల వెంకటేశ్వరులు, తిండి నారాయణరెడ్డి, స్టివెన్, తిరిపతిరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.